WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 231 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 18 ఆగస్టు 2025 | వెల : 2-00

## 5 జిల్లాలకు రెడ్ అలర్ట్



- విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమలో కుంభవృష్టి కురిసే అవకాశం
- అల్పపీడనం.. వాయుగుండమయ్యే చాన్స్
- ఓడరేవుల్లో మూడో నంబరు హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచన
- విపత్తుల సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101 విడుదల

స్వర్ణసాగరం, విశాఖపట్నం, అమరావతి

ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు ఆనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఆదివారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి సోమవారం నాటికి వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత 24 గంటల్లో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ దిశగా పయనించనుంది. రుతుపవన ద్రోణి తూర్పుభాగం ఆదివారం నాటికి జగదల్‌పూర్ నుంచి బంగాళా ఖాతం వరకు విస్తరించింది. ఛత్తీస్‌గఢ్‌లోని మరో అల్పపీడనం ఆదివారం విదర్భ వద్ద కేంద్రీకృతమైంది. ఇంకా బంగాళాఖాతంలోని అల్పపీడనం నుంచి ఉత్తరాంధ్ర, ఛత్తీస్‌గఢ్, విదర్భ, గుజరాత్ మీదుగా అరేబియా సముద్రం వరకు తూర్పు, పడమర ద్రోణి విస్తరించింది. వీటన్నింటి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలపడి - మిగతా 2లో

## భాజపాను అఫిడవిట్ అడగలేదేం!



- ఈసీ బెదిరింపులకు భయపడను: రాహుల్
- బిహార్‌లో మొదలైన 'ఓటర్ అధికార్ యాత్ర'
- 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్, తేజస్వి



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

- ఎన్డీయే తరపున బరిలోకి
- తమిళనాడు బీజేపీ నేతను ఎంపిక చేసిన బీజేపీ

## ఢిల్లీలో లోకేశ్

- నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ
- పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ
- వివిధ ప్రతిపాదనల సమర్పణ
- 21న వెళ్లనున్న సీఎం చంద్రబాబు



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ ఆదివారం రాత్రి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సోమవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర ఐటీ–ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ, షిప్పింగ్– జలరవాణా మంత్రి సర్బానంద్ సోనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, - మిగతా 2లో

## వారంలో అఫిడవిట్ ఇవ్వాలి.. లేదా క్షమాపణ చెప్పాలి




- ఎన్నికల కమిషన్‌కు ఏ పార్టీ అయినా ఒకటే!
- అధికార పక్షమా, ప్రతిపక్షమా అని చూడదు
- ఎన్నికల్లో కోటి మందికిపైగా సిబ్బంది పాల్గొంటారు
- వారందరి ముందూ ఓట్ల దొంగతనం సాధ్యమా?
- రాజకీయ ప్రయోజనాల కోసం
- ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి కాలుస్తున్నారు
- రాహుల్ ఆరోపణలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ధ్వజం
- బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది పేర్లతో
- కూడిన జాబితాను వెబ్‌సైట్లలో పెట్టినట్టు వెల్లడి
- ఈసీ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి: కాంగ్రెస్

స్వర్ణసాగరం న్యూఢిల్లీ,

బీజేపీని గెలిపించేందుకు ఎన్నికల కమిషన్ ఓట్ల చోరీకి పాల్పడుతోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ సహా విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఈసీ ఘాటుగా స్పందించింది. ఈ ఆరోపణలను నిరూపించే సాక్ష్యాలతో వారంరోజుల్లోగా ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయాలని.. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని.. ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ రెండూ తప్ప మూడో ప్రత్యామ్నాయమే లేదని ఆయన స్పష్టం చేశారు. వారంలోగా ప్రమాణపత్రం సమర్పించకుంటే ఓటర్ల జాబితాపై వస్తున్న ఆరోపణలన్నీ ఆధారరహితమైనవిగా - మిగతా 2లో

## భారత్‌కు తిరిగొచ్చిన గగన యాత్రికుడు

- శుభాంశు శుక్లాకు ఢిల్లీలో ఘనస్వాగతం
- నేడు మోదీతో భేటీ





## జీఎస్టీ సంస్కరణలకు సహకరించండి

- రాష్ట్రాలకు ప్రధాని మోదీ పిలుపు
- ఢిల్లీలో రూ.11వేల కోట్ల హైవే ప్రాజెక్టుల ప్రారంభం
- చిన్న, భారీ వ్యాపారులకూ మేలు చేస్తుంది
- జీఎస్టీ చట్టాన్ని మరింత సరళీకరించాలి
- పన్ను రేట్లను సవరించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది
- "సంస్కరణలు సుపరిపాలన పురోగతిని సూచిస్తాయి.

## బాధ్యత ఉండొద్దా

టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్

- మీరు చేసే పనులకు పార్టీ నష్టపోవాలా?
- కొందరు ఎమ్మెల్యేల తీరుపై సీఎం సీరియస్
- ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉంటాం
- పదవుల్లో ఉన్నారు.. అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర నాయకత్వానికి ముఖ్యమంత్రి ఆదేశం
- ఫ్రీ బస్సులపై వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- పథకాలపై ప్రజలతో మమేకం కావాలి
- ఆముదాలవలస, గుంటూరు తూర్పు,అనంత ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వండి



స్వర్ణసాగరం అమరావతి

కొందరు ఎమ్మెల్యేలు, నేతలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. వారు చేసే తప్పులకు పార్టీ ఎందుకు నష్టపోవాలని నిలదీశారు. ఇలాంటి విషయాల్లో ఇక కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టంచేశారు. బాధ్యతగల పదవుల్లో ఉన్నప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ప్రభుత్వ పథకాల అమలుపై చంద్రబాబు టీడీపీ శ్రేణులతో ఆదివారం - మిగతా 2లో

మీ బలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2010/1506
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఆర్ఆర్ సినిమా హాల్‌కి వెళ్తే అంతే సంగతులు

**అరకొర వసతులతో హాల్ చెల్ చేస్తారు**
**రిలీజ్ సినిమాకు 300 నుంచి 400కు బ్లాక్ లో టికెట్లు కొనాల్సిందే**
**జీఎస్టీ పేరుతో దోపిడీ**
**తిరుపతి జీఎస్టీ తో కాళహస్తిలో చలామణి అవుతారు**
**ఆర్ఆర్ సినిమా హాల్లో తిను బండారాలకు జీఎస్టీ లేదు**
**ధరల పట్టిక ఎక్కడ..?**
**ఇంటర్వెల్లు.. జేబుకు చిల్లు**
**మాల్స్, మల్టీ, మెగా టాకీస్ ల పేరిట దోపిడీ**
**చెప్పిందే రేటు, అమ్మిందే ఎంఆర్పీ**
**టిక్కెట్టు నుంచి స్నాక్స్ దాకా భారీగా పన్ను**
**బలవంతంగా పార్కింగ్ వసూళ్లు**
**బెంబేలెత్తిపోతున్న సామాన్యులు**

-శ్రీకాళహస్తి

మళ్లీ పాతరోజులొస్తే బాగుండు అనిపిస్తోంది సినిమా హాళ్ల వరిస్థితి.. అప్పట్లో రూ.50 జేబులో పెట్టుకెళ్తే.. టిక్కెట్టు కొని హాయిగా సినిమా చూసి విరామ సమయంలో కావాల్సింది కొని తినే పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా సినిమా హాళ్లు తయారయ్యాయి.

**శ్రీకాళహస్తిలో ఆర్ఆర్ సినిమా హాల్ నిర్వహకుల రూటే సపరేట్..**

ఆ సినిమా హాలుకు వెళ్తే అంతే సంగతులు అరకొర వసతులతో హాల్ చెల్ చేస్తారు. అడిగిన వారిపై రౌడీయిజం చూపిస్తారు కొత్త సినిమా వస్తే చాలండొయ్ అభిమానుల్ని ఆడుకుంటారు. వారి మాట వినకపోతే వారిపై చెయ్యి చేసుకుంటారు. ఎవరైనా వారు చెప్పింది వినాల్సిందే ఇది ఆర్ఆర్ సినిమా హాల్ నిర్వాహకుల పరిస్థితి..

**ఈ సినిమా హాల్లో బ్లాక్ లోనే టికెట్లు దొరుకుతాయట..! ఆన్లైన్లో దొరకవట...**

కొత్త సినిమా వచ్చేసిందోయ్ ఇంక బ్లాక్ టికెట్లు అమ్మే వాళ్ల జోబులు నిండుతాయి. ఇక్కడ వాళ్లే టికెట్లు బుక్ చేసుకుని హౌస్ ఫుల్ బోర్డు పెట్టేస్తారు. ఆ టికెట్లను చక్కగా బ్లాక్లో అమ్ముతారు. ఈ సినిమా హాలు కు వెళ్లాలంటే 300 నుంచి 400 రూపాయలు పెట్టి టికెట్టు బ్లాక్లో కొనాల్సిందే.. లేదంటే ఇంటికి తిరిగి వెళ్ళిపోవాల్సిందే... ఈ సినిమా హాల్ కి వెళితే జోబులకు సిల్లు పడాల్సిందే.. అధిక ధరలకు టికెట్లు ఎందుకు అమ్ముతున్నారు అని అడిగితే రౌడీలతో బెదిరిస్తారు... 190 రూపాయలు ఉన్నాయి టికెట్ అభిమానులు కొనాలంటే కొత్త సినిమా రిలీజ్ అయిన పది రోజుల తర్వాతనే ఆ రేటుకు దొరుకుతాయి రిలీజ్ సినిమా రెండు మూడు రోజుల్లో ఆ సినిమా హాల్లో టికెట్లకు బలే గిరాకీ.

సినిమా హాళ్లకు బదులు మాల్స్, మల్టీప్లెక్స్, మెగా టాకీస్లు వచ్చేయడంతో టిక్కెట్టు ధరలతో పాటు తినుబండారాల ధరలు అమాంతం పెరిగి పోయాయి. ప్రతి దానిపైనా టాక్సు వేస్తూ సినిమాకు వచ్చే ప్రేక్షకుడి నుంచి అధిక మొత్తంలో గుంజుతున్నారు. ప్రస్తుత సినిమా హాళ్ల పరిస్థితి ఎలా ఉందంటే " చారానా కోడి పిల్లకు.. బారానా మసాలా" అన్న చందాన తయారయ్యాయి. రూ. 190 టిక్కెట్టు కొని సినిమాకు వెళితే ఇంటర్వెల్ సమయంలో తినుబండారాల కోసం టిక్కెట్టు ధర కన్నా పది రెట్లు చెల్లించాల్సి వస్తోంది. ఈ లెక్కన వీకెండ్ ఎంజాయ్ చేద్దామని స్నేహితులు, ఫ్యామిలీతో కలిసి వెళ్లిన వారికి థియేటర్ యాజమాన్యాలు చుక్కలు చూపిస్తున్నాయి. ఒకటి థియేటర్లో, రెండు ఇంటర్వెల్లో..!! సినిమా థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల నుంచి టిక్కెట్టు, స్నాక్స్, పార్కింగ్ల పేరిట అదనపు వసూళ్లు చేయొద్దని న్యాయస్థానాలు కోడై కూస్తున్నా... తాము న్యాయస్థానాల పరిధిలోకి రామంటూ థియేటర్ల యాజమాన్యాలు పెడచెవిన పెడుతుండటం గమనార్హం.

**చెప్పిందే రేటు, అమ్మిందే ఎంఆర్పీ**

స్మార్ట్ఫోన్లను పక్కన పెట్టి సినిమా ప్రియులను కార్పోరేట్లు శక్తులు ఆకట్టుకునేందుకు మాల్స్, ఐ మాక్స్, మల్టీ ప్లెక్స్, మెగా టాకీస్లను నెలకొల్పి, సినిమా చూస్తే వీటిల్లోనే చూడాలన్న భావన ప్రేక్షకుడిలో కల్గిస్తున్నారు. తాము 'చెప్పిందే రేటు.. అమ్మిందే ఎంఆర్పీ' అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద టిక్కెట్టు అమ్మకాలు కూడా నిలిపేసి కేవలం ఆన్లైన్ వ్యవస్థ ద్వారానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలన్న నిబంధనలు పెట్టారు. తద్వారా రోజుకో ఆన్లైన్ రేటును పెడుతూ దానిపై బుకింగ్ ఛార్జీలు, ఇంటర్నెట్ హ్యాండ్లింగ్ ఛార్జీలు, సెంట్రల్ జీఎస్టీ, స్టేట్ జీఎస్టీల పేరుతో టాక్సు వసూలు చేస్తున్నారు. సాధారణంగా ఆన్లైన్లో రూ.100పై టిక్కెట్టు బుక్ చేస్తే వివిధ ట్యాక్సు కింద రూ.21లు చెల్లించాల్సి వస్తోంది. అయితే ఆన్లైన్ ట్యాక్సు నుంచి తప్పించుకునేందుకు బాక్సాఫీస్ వద్ద టిక్కెట్ల కోసం వెళ్లే వారికి టిక్కెట్లు ఇవ్వమని, అన్నీ బుక్ అయిపోయాయంటూ నిర్వాహకులు కుంటి సాకులు చెబుతున్నారు. ఇక ఎలాగోలా టిక్కెట్టు కొని సినిమా థియేటర్ కు వెళ్లిన ప్రేక్షకుడికి ఇంటర్వెల్లో అసలైన సినిమా కనపడుతోంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఓ ప్రముఖ నిర్మాత నిర్వహిస్తున్న రెండు మెగా టాకీస్ సినిమా థియేటర్లలోని క్యాంటీన్ స్నాక్స్ ధరలు చూస్తే.. రూ.10 విలువ జేసే పాప్ కార్న్ ను రూ.100 నుంచి180

రూ.15కే వచ్చే ఎగ్ పప్పు రూ.50కు,

రూ.10కే లభించే వెజ్ పప్పు రూ.50కు,

రూ.30కే లభించే చికెన్ నగెట్సు రూ.60కు,

రూ.10కే లభించే ప్రెంచ్ ప్రెస్సు రూ.60కు,

రూ.20కే లభించే వాటర్ బాటిల్ ను

రూ.40కు, 500 మి.లీ డైట్ కోక్ను రూ.100కు విక్రయిస్తున్నారు. ఇక ప్రెండ్లీ కాంబోల పేరుతో ఒక్కో దానిపై రూ.వెయ్యి గుంజుతున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారికి తాము అమ్మేది ఇంతేననీ, మీరెవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ థియేటర్ యాజమాన్యాలు ఎదురు సమాధానం చెబుతుండటం గమనార్హం. ఇక తిరుపతి, నెల్లూరు, విజయవాడ లాంటి నగరాల్లో నిర్వహించే మాల్స్, మల్టీ ప్లెక్స్, ఐ మాక్స్ థియేటర్లలో స్నాక్స్ ధరలు పది రెట్లు ఉంటున్నట్లు సమాచారం.

ఆర్ఆర్ సినిమా హాల్లో తిని బండారులకు కొత్తకోణం జీఎస్టీ ఉందంటారు. అయితే ఆ జీఎస్టీ కే త్రి కె ఆర్ ఆర్ పిచ్చర్ ప్యాలెస్ తిరుపతిలోని డోర్ నెంబర్ 22/7/1 సుబ్బారెడ్డి నగర్ తిరుపతిలో ఈ జీఎస్టీకి తినుబండారు అమ్మడానికి అనుమతి ఉంది. ఆ తిరుపతి జీఎస్టీ ని శ్రీకాళహస్తిలో ఆర్ఆర్ సినిమా హాల్లో వేసి జిఎస్టి చూపిస్తూ అభిమానుల దగ్గర వేలకు వేలు గుంజేస్తున్నారు.

ఇంతకీ ఈ సినిమా హాల్ కి పర్మిషన్ ఉందా లేదా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయండోయ్...

.పార్కింగ్ కూడా బిల్లు ఇస్తారు..

అసలు వారికి పార్కింగ్ ఏ లేదు.. మరి బిల్లు ఎలా ఇస్తారు..

ముద్ర వేసి ఇస్తారుడోయ్..

పార్కింగ్ చేసినా బాదుడే!

అధిక ధరలకు టిక్కెట్టు కొని, ఊహించని ధరల్లో స్నాక్స్ కొని ఆపై సినిమా చూసి బయటకొస్తున్న ప్రేక్షకులకు మరొక సినిమాను థియేటర్ యాజమాన్యాలు చూపెడుతున్నాయి.

కే జి ఎఫ్ సినిమాలో ఆ ముద్ర ఉంటే ఆ బండిని ఆపే వారు ఉండరు కే జి ఎఫ్ సినిమాని తలపిస్తున్నట్టుగా ఆర్ఆర్ సినిమా హాల్ నిర్వాహకులు పార్కింగ్ పేరుతో టికెట్ పై ముద్ర వేసి పార్కింగ్ బిల్ అంటూ వసూలు చేస్తున్నారు. ఆ ముద్ర ఉంటేనే రైట్ రైట్ లేదంటే ఎంతటి వాడినైనా ఆపేస్తారు.. పార్కింగ్ ఫీజు కట్టకపోతే బండి తాళాలు గుంజేస్తారు.










ఫ్యామిలీతో సినిమాకి ఆ సినిమా హాలు యాజమాన్యంతో గొడవ పడలేక వాళ్లు అడిగిన డబ్బులు చెల్లించి వాహనాన్ని తెచ్చుకుంటున్నారు.

పార్కింగ్ ఫీజు పేరిట ఏకంగా ఒక్కో ద్విచక్ర వాహనానికి రూ.20 గుంజుతున్నారు. కారుకైతే రూ.100 ఇవ్వాల్సిందే. సినిమా చూసేందుకు వచ్చే ప్రేక్షకుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని

కోర్టులు చెబుతున్నా యాజమాన్యాలు మాత్రం బలవంతంగా వసూలు చేస్తున్నాయని జనాలు ఆంధ్ర విద్రలో ధరలు పెంచేస్తున్నా స్నాక్స్ ఎంఆర్పీ ధరలను పక్కన పెట్టేస్తున్నా, బలవంతంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నా సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై వెల్లువెత్తుతున్నాయి.

**మల విసర్జనకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే..**

విరామ సమయంలో ఆ సినిమా హాల్లో మల విసర్జనకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.. ఆ బాత్రూములు కంపు కొడుతున్నాయి. ఇంత ఖర్చు చేస్తున్న. వేళ్ళకు వేల ఖర్చుపెట్టి సినిమా చూస్తున్న.. మల విసర్జన చేయాలంటే.. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది.. మరి కొంతమంది వెళ్లలేక.

కడుపు ఉబ్బ పెట్టుకొని బయట రావాలని పరిస్థితి నెలకొంటుంది.

**సినిమా హాలుకు జీఎస్టీ లేదు తినిబండారాలకు జీఎస్టీ లేదు**

ఈ ఆర్ఆర్ సినిమా హాలుకు శ్రీకాళహస్తిలో సినిమా హాలుకు జిఎస్టి లేదు.. తినుబండాలకు జీఎస్టీ లేదు... తిరుపతిలోని ఓ వ్యక్తి మీద జిఎస్టి ఉంది. దాన్ని బూచిగా చూపిస్తూ.. కాళహస్తిలో చాలామంది అవుతున్నారు... ఇదండీ ఈ సినిమా హాల్ నివాహకుల పరిస్థితి..

స్వర్ణసాగరం రెవెన్యూ అధికారులను వివరణ కోరగా.. ఆర్డిఓ దగ్గర నుంచి తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ వరకు, ముడుపులకు పాల్పడి ఏ ఒక్కరు గత రెండు రోజుల నుంచి సినిమా హాల విషయంపై వివరణ అడగాలని ఫోన్ చేస్తే పట్టించుకోని పాపన్న పోవటం లేదు. ఈ అధికారులు ఫోను కూడా ఎత్తట్లేదు..

## భాజపాను అఫిడవిట్ అడగలేదేం!

సాసారాం, ఔరంగాబాద్ (బిహార్):

ఎన్నికల సంఘం (ఈసీ)పై మీడియా ఎదుట తాను చేసిన ఆరోపణలకు అఫిడవిట్ అడిగారని, అనురాగ్ ఠాకుర్ వంటి భాజపా నేతలు అదే మాట్లాడినా ఈసీ పట్టించుకోదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ నిలదీశారు. "మోదీ, అమిత్ షా, ఈసీ స్పష్టంగా వినాలి.. మీ అధికారుల బెదిరింపులకు నేను, తేజస్వి భయపడబోం. ప్రజలకు నిజాలు చెబుతూనే ఉంటాం" అని అన్నారు. భాజపాతో కలిసి ఈసీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఇప్పుడు యావత్తు దేశానికి తెలిసిపోయిందన్నారు. బిహార్‌లోని 20 జిల్లాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగే 'ఓటర్ అధికార్ యాత్ర'ను సాసారాం నగరం నుంచి ఆదివారం ప్రారంభించిన రాహుల్ ఈసీపై ఆరోపణలను తీవ్రతరం చేశారు. ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) పేరిట బిహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల వంటి కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. 'ఇండియా' కూటమి దీనికి అనుమతించబోదని, ఓటు అధికారాన్ని పేదల నుంచి దూరం కానివ్వబోమని తెలిపారు. "మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి సత్తా చాటింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మాదే విజయమనే అంచనాలు వెలువడ్డాయి. నాలుగు నెలల్లోనే కోటిమంది కొత్త ఓటర్లు వచ్చి చేరడంతో భాజపా కూటమి గెలిచింది. ఎక్కడైతే ఓట్లు పెరిగాయో అక్కడ కాషాయ పార్టీ గెలిచింది. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, భాజపా ప్రయత్నిస్తున్నాయి. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే ఈ యాత్రను ప్రారంభించాం.

**ఒత్తిడితోనే కులగణనకు మోదీ అంగీకారం**

మోదీ సిసలైన కులగణనను చేయించరని నాకు తెలుసు. ఇండియా కూటమి మాత్రమే ఆ పని చేయగలదు. కేవలం ఒత్తిడితోనే ప్రధాని కులగణనను ప్రకటించారు.. అది కార్యరూపం దాల్చదు" అని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఔరంగాబాద్ సభలో రాహుల్ మాట్లాడుతూ ఆదివారం ఈసీ నిర్వహించిన మీడియా సమావేశాన్ని ప్రస్తావించారు. "ఈసీని నేను ఒక్కటే అడగాలనుకొంటున్నా. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీపై నిబంధనలను ప్రభుత్వం ఎందుకు మార్చింది? మీకు తెలుసా.. 2023లో చేసిన చట్టం ప్రకారం ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసును మనం పెట్టలేం. దేశంలోని ఏ కోర్టులోనూ వారిపై కేసు పెట్టకూడదు. ఓటుచోరీలో తమకు సహకరిస్తున్న ఈసీని ఆదుకునేందుకే నరేంద్ర మోదీ, అమిత్‌షా ఈ చట్టం తెచ్చారు. ఇంటి నుంచి బయటికి వెళ్లొద్దని డాక్టర్లు చెప్పినా వినకుండా నా కోసం సభకు వచ్చిన లాలూజీకి మనసారా ధన్యవాదాలు చెబుతున్నా" అని రాహుల్‌గాంధీ అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నడిపిన జీపులో రాహుల్ గాంధీ నిలబడి ఉండగా, ఇతర మహాగఠ్బంధన్ నేతలు అందులో కూర్చొని సభకు వచ్చారు. రాహుల్‌ను "హమారే బడేభాయ్" అంటూ తేజస్వీ తన ప్రసంగంలో పేర్కొనడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన ముకేశ్ సహానీ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సీపీఎంకు చెందిన సుభాషిణి అలి, సీపీఐ నేత పి.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలకు సహకరించండి

దిల్లీ




తదుపరి తరం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలను దీపావళికి ముందే అమల్లోకి తీసుకొచ్చేందుకు సహకరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రతిపాదిత సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. అదేవిధంగా చిన్న, భారీ వ్యాపారులకూ మేలు చేస్తుందన్నారు. దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని తగ్గించేందుకు దాదాపు రూ.11 వేల కోట్లతో నిర్మించిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జీఎస్టీ చట్టాన్ని మరింత సరళీకరించాలని, పన్ను రేట్లను సవరించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని మోదీ తెలిపారు. "సంస్కరణలు సుపరిపాలన పురోగతిని సూచిస్తాయి. ఈ కారణంగానే నిరంతర అభివృద్ధికి మేం ప్రాధాన్యం ఇస్తాం. సమీప భవిష్యత్తులో ప్రజల జీవన పరిస్థితులు, వ్యాపార కార్యకలాపాలు మరింత సులభతరంగా, సౌకర్యవంతంగా మార్చడం లక్ష్యంగా జీఎస్టీలో సంస్కరణలను తీసుకొస్తున్నాం. వచ్చే దీపావళికి ప్రజలు పండుగను మరింత సంతోషంగా జరుపుకొనేలా ఈ సంస్కరణలు రెట్టింపు ప్రయోజనాలను కలిగిస్తాయి" అని మోదీ పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రతిపాదిత ముసాయిదాను కేంద్రం అన్ని రాష్ట్రాలకు పంపిందన్నారు.

**అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు**

ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు తిరోగమన చట్టాలను కొనసాగించాయని మోదీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## భారత్‌కు తిరిగొచ్చిన గగన యాత్రికుడు



దిల్లీ: యాక్సియం-4 మిషన్ ద్వారా రోదసియాత్ర పూర్తిచేసుకున్న వ్యోమగామి శుభాంశు శుక్లా ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. దిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్ ఘన స్వాగతం పలికారు. శుభాంశు భార్య కామ్నా శుక్లా, కుమారుడు కియాష్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చిన ప్రజలు డ్రమ్స్ వాయిస్తూ, త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ సందడి చేశారు. శుభాంశు వెంట మరో వ్యోమగామి ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా ఉన్నారు. అంతరిక్ష యాత్ర కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా శుభాంశు శుక్లా అమెరికాలో ఉన్నారు. జూన్ 25 నుంచి జులై 15 వరకూ ఆయన రోదసి యాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే. భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరిన ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారు. భూమికి తిరిగి వచ్చినప్పటి నుంచి అమెరికాలోనే ఉంటున్నారు.


**నేడు లోక్‌సభలో ప్రత్యేక చర్చ**

శుక్లా.. సోమవారం ప్రధాని మోదీతో భేటీ అవుతారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న దిల్లీలో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో శుక్లా పాల్గొంటారు. 'ఐఎస్ఎస్‌కు భారత తొలి వ్యోమగామి' అనే అంశంపై సోమవారం లోక్‌సభలో చర్చకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో విశేష అనుభవం ఉంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి చెందిన అభ్యర్థిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి ఉంటారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో తాము విపక్షాలతో కూడా సంప్రదిస్తున్నామని, ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించాలని వారిని కోరుతున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో 786 మంది సభ్యులుండగా, ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి కనీసం 394 ఓట్లు అవసరం. అయితే ఎన్డీఏ కూటమికి రెండు సభల్లో కలిపి 422 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ అభ్యర్థి ఎన్నిక నల్లేరు మీద బండిగా భావిస్తున్నారు. కాగా, ఇంతకుముందు ఉప రాష్ట్రపతిగా పనిచేసిన జగదీప్ ధన్‌ఖడ్ కూడా ఆ పదవికిలోకి రాకముందు గవర్నర్‌గా పనిచేశారు. ఈ ఎన్నికకు నామినేషన్ దాఖలుకు ఆగస్టు 21 ఆఖరు తేదీ. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖ నేతలు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి దింపేందుకు సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కార్యాలయంలో సమావేశం కానున్నట్టు ఇండియా కూటమి తెలిపింది.



**'తమిళనాడు మోదీ'గా గుర్తింపు**

ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ 1957, అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. తమిళనాడులో ప్రభావవంతమైన గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఈ ఓబీసీ నేతకు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో సుమారు 40 ఏండ్ల అనుభవం ఉంది. తమిళనాడు మోదీగా ఆయనను పిలుస్తారు. 2003 నుంచి 2006 వరకు ఆయన తమిళనాడు బీజేపీ అధ్యక్షునిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవం ఉన్న ఆయన తమిళనాడులో రెండు సార్లు ఎంపీగా చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా 2024, జూలై 31న బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు 2023 ఫిబ్రవరి 18 నుంచి 2024 జూలై 30 వరకు జార?ండ్ గవర్నర్‌గా, 2024 మార్చి నుంచి జూలై వరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా 2024 మార్చి నుంచి ఆగస్టు వరకు పనిచేశారు.

# అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ

అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ



ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# వారంలో అఫిడవిట్ ఇవ్వాలి.. లేదా క్షమాపణ చెప్పాలి

విజయవాడ

పరిగణించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి, ప్రతిపక్షానికి మధ్య ఈసీ ఎలాంటి తేడా చూపదని, తమకు ఏ రాజకీయ పార్టీ అయినా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టినఉద్దేశమే.. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సవరించడమని, కానీ దీనిపై పలు పార్టీలు తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తూ వాస్తవికతను మరిచిపోతున్నాయని.. తమ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు. ఓట్ల చోరీ, డబుల్ ఓటింగ్ వంటి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని ఆయన కొట్టిపారేశారు. 'ఓట్ల చోరీ' వంటి పదాలు ఉపయోగించడం రాజ్యాంగాన్ని అవమానపరచడమే నని జ్ఞానేశ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని హడావుడిగా జరిపేస్తున్నారన్న వాదన పస లేనిదని.. ప్రతి ఎన్నికకు ముందూ ఓటరు జాబితాను సరిదిద్దడం ఎన్నికల కమిషన్ చట్టబద్ధమైన విధి అని స్పష్టం చేశారు. ఓటర్ల డేటా బేస్‌లో తప్పులు సవరించాలని అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడం వల్లే ఈ ప్రక్రియ చేపట్టినట్టు వెల్లడించారు. బిహార్‌లో ముసాయిదా ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే తెలపడానికి, ఫిర్యాదులుంటే చేయడానికి అన్ని రాజకీయ పార్టీలకూ ఇంకా 15 రోజుల గడువు ఉందని గుర్తు చేశారు. "ఈసీ తలుపులు అందరికీ తెరిచేఉంటాయి. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు పారదర్శకంగా పనిచేస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు, పూర్తి స్థాయిలో పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు.

**సాధ్యమేనా?**

కోటి మంది అధికారులు, పది లక్షల మంది బూత్ స్థాయి అధికారులు, ఇరవై లక్షల మంది పోలింగ్ ఏజెంట్లు ఒక లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారని.. ఇంతమంది ముందు ఓట్లను దొంగతనం చేయడం సాధ్యమవుతుందా? అని సీఈసీ ప్రశ్నించారు. రెండుసార్లు ఓటింగ్ జరిగినట్లు ఆరోపణలు చేసిన వారిని రుజువులు అడిగితే.. ఇప్పటివరకూ తమకు సమర్పించలేదని




తెలిపారు. ఇలాంటి ఆరోపణల వల్ల ఎన్నికల కమిషన్ కానీ, ఓటర్ కానీ భయపడరని అన్నారు. ఓటర్లను అవమానపరిస్తే ఎన్నికల కమిషన్ మౌనంగా ఉండదని హెచ్చరించారు. వలసల వల్లో, ఇతరత్రా కారణాలవల్లనో, అధికార యంత్రాంగం పనితీరులో లోపాలవల్లనో ఒక ఓటరు ఒకటికి మించి ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయని.. అలాంటి తప్పులను పరిష్కరించేందుకే ఈసీ ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతోందని జ్ఞానేశ్‌కుమార్ పేర్కొన్నారు. అలాగే.. విపక్షాలు లేవనెత్తిన 'హౌస్ నంబర్ జీరో' సమస్యపైనా ఆయన స్పందించారు. "చాలామంది ఓటర్లకు ఇళ్లు ఉండవు. కానీ, వారి పేరు జాబితాలో ఉంటుంది. జాబితాలో ఇచ్చిన చిరునామాకు వారు కేవలం రాత్రిపూట నిద్రించడానికి వస్తారు. కొందరైతే రోడ్లపక్కన, వంతెనల కింద పడుకుంటారు. అలాంటివారిని ఫేక్ ఓటర్లంటే.. ఆ పేద ఓటర్లను హేళన చేసినట్టే" అని ఆవేదన వెలిబుచ్చారు. పంచాయతీలు, మునిసిపాలిటీలు ఇళ్లకు నంబర్ కేటాయించకపోవడం వల్ల.. కోట్లాది మంది ఓటర్ల ఇంటి నంబర్ 'జీరో'గా ఉంటోందని పేర్కొన్నారు. ఉదాహరణకు.. నగరాల్లో అనుమతులులేని కాలనీలు చాలా ఉంటాయని, ఆ కాలనీల్లో ఉండేవారికి ఇంటినంబర్లు ఉండవని(అధికారులు కేటాయించరని).. అలాంటివారు ఓటరు ఐడీ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు చిరునామా అనే చోట ఏం రాస్తారని నిలదీశారు. అలాంటి సందర్భాల్లో వారి ఇంటినంబర్ స్థానంలో ఊహాత్మక సంఖ్య ఇవ్వడం ద్వారా అలాంటి ఓటర్ల పక్షాన ఈసీ నిలబడుతుందన్నారు.

**అలా ఇవ్వం..**

సుప్రీంకోర్టు ఆదేశించినట్టుగా.. బిహార్‌లో ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను, వారి వివరాలను జిల్లాల వారీగా ఈసీ వెబ్‌సైట్లలో ప్రచురించినట్టు సీఈసీ తెలిపారు. అయితే.. యంత్రాల సాయంతో చదవదగ్గ రీతిలో (మెషీన్ రీడబుల్) ఓటర్ల జాబితాను విడుదల చేస్తే ఓటర్ల ప్రైవసీకి భంగం కలుగుతుందని 2019లో సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌ని ఎవరైనా ఎడిట్ చేసే (మార్చే) ప్రమాదం ఉంటుంది కాబట్టే దాన్ని నిషేధించారని తెలిపారు. కనుక ఆ నమూనాలో ఓటరు జాబితాను రాజకీయ పార్టీలతో పంచుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఎన్నికల నిబంధనావళిలోని క్లాజ్ నంబరు 11.2.2.2లో సైతం ఓటరు జాబితా 'టెక్స్ట్ మోడ్'లో ఉండాలని మాత్రమే పేర్కొన్నారని.. ముసాయిదా ఓటర్ల జాబితాను 'సెర్చబుల్ (ఓటరు గుర్తింపు కార్డు నంబర్‌తో వెతకగలిగే) పీడీఎఫ్' రూపంలో ఈసీ వెబ్‌సైట్‌లో పెట్టాలని చెప్పలేదని గుర్తుచేశారు. కాబట్టి అలా పెట్టాలని అడిగే హక్కు పిటిషనర్‌కు లేదని జ్ఞానేశ్‌కుమార్ పేర్కొన్నారు.

**ఈసీ తీరు బహిర్గతమైంది..**

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్‌రమేశ్ స్పందించారు. "సాసారాం నుంచి రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార యాత్ర' ప్రారంభించిన కొద్దిసేపటికే సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు మీడియాతో మాట్లాడుతూ.. తమకు అధికార, ప్రతిపక్షాల మధ్య తేడా లేదన్నారు. కొండంత సాక్ష్యాలు ఎదురుగా ఉన్నా వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం. రాహుల్‌గాంధీ లేవనెత్తిన ఏ ఒక్క నిశితమైన ప్రశ్నకు కూడా సమాధానం ఇవ్వలేదు" అని తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాలతో సహా వెల్లడించాలంటూ ఆగస్టు 14వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఈసీ తూచాతప్పకుండా పాటిస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన డేటాలోని వాస్తవాలనే రాహుల్ చెప్పారని గుర్తుచేశారు. అసమర్థతవల్లే

## ఢిల్లీలో లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కూడా ఆయన భేటీ అవుతారు. పెండింగ్ ప్రాజెక్టులపై చర్చిస్తారు. రాష్ట్రప్రభుత్వం తరఫున వివిధ ప్రతిపాదనలను వారికి సమర్పిస్తారు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు 21న ఢిల్లీ వెళ్లనున్నారు. 22న పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు.

**స్వాతంత్ర్య పోరాటాన్ని జగన్ అవమానించారు: లోకేశ్**

స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఎగురవేయకపోవడం జగన్ అహంకారానికి నిదర్శనమే కాకుండా స్వాతంత్ర్య పోరాటాన్ని అవమానించడం కూడా అని మంత్రి లోకేశ్ అన్నారు. దేశాన్ని అవమానించినందుకు ఆయన దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని 'ఎక్స్'లో డిమాండ్ చేశారు. 'వైఎస్ జగన్ ఇన్సల్ట్స్ నేషన్' అని ట్యాగ్ లైన్ పెట్టారు.

## బాధ్యత ఉండొద్దా

-మొదటిపేజీ తరువాయి

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు ఎమ్మెల్యేలపై ఇటీవల కాలంలో వచ్చిన విమర్శలు, ఆరోపణలపై ఆయన సీరియస్ అయ్యారు. ముఖ్యంగా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై కేజీవీబీ ప్రిన్సిపాల్ సౌమ్య చేసిన ఆరోపణలు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను సీఎం ప్రస్తావిస్తూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలనూ తప్పుబట్టారు. ఈ ముగ్గురి కారణంగా వచ్చిన విమర్శలు, తలెత్తిన వివాదాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల వ్యవహారశైలి చిన్న విమర్శకు కూడా ఆస్కారం ఇచ్చేలా ఉండకూడదని పదే పదే చెబుతున్నా తీరు మార్చుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, నేతలు వ్యక్తిగతంగా చేసే పనులు పార్టీకి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఆయా వ్యవహారాల్లో తమ తప్పులేకుంటే.. తప్పుడు ప్రచారంపై ఎమ్మెల్యేలు గానీ, పార్టీ నేతలు గానీ వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని స్పష్టంచేశారు.

**పథకాల అమల్లో భాగస్వాములు కావాలి**

సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజాస్పందనపై పార్టీ వర్గాలతో చంద్రబాబు సమీక్షించారు. అన్నదాత సుఖీభవ పథకంపై అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన ర్యాలీలు, కార్యక్రమాల ఎంత వరకు విజయవంతం అయ్యాయో అడిగి తెలుసుకున్నారు. స్త్రీశక్తి పేరుతో ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణంపై అన్ని ప్రాంతాల్లో అద్భుత స్పందన వస్తోందని పార్టీ నేతలు ఆయనకు చెప్పారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్‌తో వైసీపీ అంతర్మథనంలో పడిందని, దీంతో తప్పుడు ప్రచారాలకు దిగుతోందని తెలిపారు. ఉచిత బస్సు పథకంపై గందరగోళం సృష్టించేందుకు వైసీపీ, దాని అనుబంధ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని వారిని సీఎం ఆదేశించారు. పథకాల అమల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు విధిగా భాగస్వాములయ్యేలా చూడాలని నిర్దేశించారు. ప్రజలతో మమేకమైతేనే పథకాల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వ్యాఖ్యానించారు.

## 5 జిల్లాలకు రెడ్ అలర్ట్



-మొదటిపేజీ తరువాయి

బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర పైకి భారీగా తేమగాలులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలతోపాటు యానాంకు విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. మంగళవారం ఉదయం వరకు ఆ జిల్లాలతోపాటు పలు జిల్లాల్లో కుంభవృష్టి, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం ఉత్తరాంధ్రలో అనేకచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. కోస్తాలో మిగిలిన ప్రాంతాలు, రాయలసీమలోనూ వర్షాలు పడుతున్నాయి. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, యానాం, అంబేద్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో అక్కడక్కడ కుంభవృష్టి, కోస్తాలోని మిగిలిన జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. ఇంకా రాయలసీమలోని తిరుపతిలో భారీగా, మిగిలిన జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. సముద్రం అల్లకల్లోలంగా మారిందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని తుఫాన్ హెచ్చరిక కేంద్రం సూచించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నంలో మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు.

**అధికారులూ అప్రమత్తం!**

అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అత్యవసర సేవల కోసం జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాలని స్పష్టం చేశారు. ప్రజలకు అత్యవసరమైతే విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101లో సంప్రదించాలని కోరారు.

## మాకు న్యాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి



మంది రాశారు. మధ్యాహ్నం తెలుగుతో పాటు కన్నడ, ఒడియా, తమిళం, ఉర్దూ మీడియంలకు కలిపి పరీక్ష జరిగింది. 15,608 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. కాగా, రెండు సెషన్లలో తెలుగు మీడియం అభ్యర్థులు పరీక్ష రాయడంతో అందరికీ కలిపి మార్కులు నార్మలైజేషన్ చేశారు. దీంతో మధ్యాహ్నం సెషన్‌లో పరీక్ష రాసిన తెలుగు మీడియం అభ్యర్థులకు ఏకంగా ఐదారు మార్కులు పెరిగాయని చెబుతున్నారు. ఒకే మీడియం అభ్యర్థులకు కలిపి నార్మలైజేషన్ చేయాలని, ఇలా వేర్వేరు మీడియంలకు చెందిన పేపర్లను కలిపి చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, దీనిపై డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డిని వివరణ కోరగా.. నిబంధనల ప్రకారమే నార్మలైజేషన్ చేశామని తెలిపారు. వేర్వేరు మీడియంలు అయినా కలిపి నార్మలైజేషన్ చేయవచ్చన్నారు. దీనిపై అభ్యర్థుల నుంచి వినతులు అందాయని, కానీ వారి వాదన సమంజసం కాదని తెలిపారు.

# “హ్యాపీ ఫ్రీ జర్నీ”థాంక్యూ ‘చంద్రబాబు’

## వరకవి పూడిలో సహకార బ్యాంక్ అధ్యక్షులు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంబరాలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 17

మండలంలోని వరకవిపూడి గ్రామంలో ఆదివారం స్థానిక టిడిపి నేత సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ముఖ్య అనుచరుడు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణం సంబరాల వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జిందాబాద్ అంటూ చేసిన నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు హర్షిస్తున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఇతర పథకాలు ఇందులో భాగమేనన్నారు. మహిళలు నిత్యం తమ అవసరాల కొరకు ఇతర ఉపాధి ప్రయాణాలకు ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి సమక్షంలో మహిళలు ఆర్టీసీ బస్సు వద్ద ఏర్పాటుచేసిన కూటమినేతల విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఏనాటి జితేంద్ర రెడ్డి, నెల్లిపూడి సుధాకర్ చిల్లకూరు శ్రీనివాసులు రెడ్డి సుబ్బారావు ముసలి నాగరాజు పాల్గొన్నారుటిడిపి కార్యకర్తలు పొదుపు సంఘాల మహిళలు హ్యాపీ ఫ్రీ జర్నీ చంద్రబాబు థాంక్యూ అంటూ చేసిన నినాదాలు వరకవి పూడిలో హోరెత్తించాయి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో కృషిచేసిన నేతలకు. పొదుపు సంఘాల మహిళలకు సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికిస్థానిక ప్రజానీకానికి ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## అవార్డు గ్రహీతకు.. ఘన సత్కారం



శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 18)

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎస్సైగా అవార్డు పొందిన ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ బిజెపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సైని కలిసి పుష్ప గుచ్చాలతో పాటు, దుస్సాలవతో మండల బిజెపి నాయకులైన, గంగాధర నెల్లూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజేంద్రన్, మండల అధ్యక్షుడు జల్లా జ్యోతి రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ నాగరాజు, తదితర బిజెపి కార్యకర్తలు కలిశారు.

## గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర ఖాది బోర్డు చైర్మన్ కే.కే .చౌదరి

### స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఏ ఈ ఓ రవీంద్ర బాబు



,ఆగస్టు 17 స్వర్ణసాగరం

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కే.కే. చౌదరి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కే.కే చౌదరి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

## “నక్కల కాలువ నుపరిశీలించిన జనసేన నేత ‘బొబ్బి పల్లి’



ముత్తుకూరు స్వర్ణ సాగరం ఆగస్టు 17

మండలంలోని పొట్టెంపాడు నక్కల కాలువ పై శిధిలావస్థలో ఉన్న వంతెనను సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదివారం పరిశీలించారు. పొట్టెంపాడు నుంచి బ్రహ్మదేవం మీదుగా నెల్లూరుకు పోయే మార్గంలో ఉన్న నక్కల కాలువ పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. గత వైసిపి పాలకులు ఈ వంతెన పరిస్థితి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు ఈ కాలువలో గుర్రపు డెక్క పెరిగిపోవడంతో వర్షాకాలంలో ఎల్లవ నీళ్లు పొంగిపొరలే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కూటమిపాలనలోవంతెన నిర్మాణ మరమ్మత్తులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో జనసేన ప్రతినిధులు పిని శెట్టి మల్లికార్జున్. ఎస్ శ్రీహరి పి సుబ్రహ్మణ్యం ముత్తుకూరు మండల నాయకులు రహీం బోలా అశోక్ గౌతం శీను అక్బర్ వినోద్ పట్టాభి లాలు బన్నీ వెంకటేష్ శీను తదితరులు పాల్గొన్నారు

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 17

కనిగిరి పట్టణం కాశిరెడ్డి కాలనీలో గల గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమైనది.నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణం ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారిని ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణం కాశిరెడ్డి కాలనీలో గల గిరిజనులకు పేదవారు ఉన్నారని పాస్టర్ వి ప్రసాద్ నిత్యవసర సరుకులు పంపిణీ అవసరంగా ఉన్నది ఇవ్వవలసిందిగా కోరినారు. వారి కోరిక మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ పి ఎడ్వర్డ్ పంపిణీ చేయడమైనది.ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వి ప్రసాద్ డి జై రావు బ్రదర్ రవి సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్యోధనుడు వధ







### చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయి

### ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్

ఐరాల, ఆగస్టు 17 స్వర్ణ సాగరం

మహాభారత యజ్ఞం, దుర్యోధనుడు వధ నాటకం చూస్తూ చిన్ననాటి రోజులను గుర్తుతెచ్చుకున్నారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ . మన సనాతన, సాంస్కృతిక వారసత్వాలు ఇప్పటికీ గ్రామాల్లో కొనసాగుతుండడం రాబోయే తరాలకు ఎంతో ఆదర్శం అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఐరాల మండలం మదిపట్లపల్లి గ్రామంలో శ్రీద్రౌపది దేవి సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా దుర్యోధనుని వధ ఘట్టాన్ని ఆసక్తిగా తిలకించారు. దుర్యోధనుడి గధ చేత బట్టి అలరించారు. కొన్నిఏళ్లుగా మహాభారత యజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామస్తులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకుడు గురజాల సందీప్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కాజూరు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## “వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ‘వస్త్ర దానం’



నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 17

వాకర్స్ క్లబ్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఆ క్లబ్బు సభ్యులు ఎస్ వి సత్యనారాయణ సోదరులు శ్రీరామ కవచం వెంకట రమణయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా నెల్లూరు ట్రంకు రోడ్డు గాంధీ బొమ్మ వద్ద ఉన్న స్వతంత్ర పార్కు వద్ద పేదలకు వస్త్ర దానం మరియు స్టీల్ బాక్సులు మరియు ప్రసాదం పంపిణీ చేశారు దాదాపు ఒక వంద మందికి ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ ఈరోజు మా సభ్యులైన ఎస్ వి సత్యనారాయణ సోదరులు శ్రీరామ కవచం వెంకటరమణయ్య గారి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని పేదలకు వస్త్రదాను ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని మన పెద్దలని గుర్తు చేసుకుంటూ వారి పేరు మీదుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సత్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాత్రికేయుల సంఘం నాయకులు జయ ప్రకాష్ క్లబ్బు గౌరవ అధ్యక్షులు పప్పు నారాయణ గౌరవ సలహా గారు వై రవి పప్పు నారాయణ సెక్రటరీ జి సుబ్రహ్మణ్యం ట్రెజరర్ ఎన్ హరినాథ్ రెడ్డి గౌతమ్ బుద్ధ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు అరవ రాయప్ప సభ్యులు ఎస్ వి సత్యనారాయణ సేగు రాము బి కృష్ణ వై రవిబాబు యోగ గురువు రవీంద్ర మరియు వాకర్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## “జిల్లా రజక సంఘం మహిళా అధ్యక్షురాలిగా ‘అల్లూరు కృష్ణవేణి’ నియామకం

### రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు జగదీష్ వెల్లడి



ముత్తుకూరు స్వర్ణ సాగరం ఆగస్టు 17

నెల్లూరు జిల్లా రజక సంఘ మహిళా అధ్యక్షురాలిగా సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు గ్రామానికి చెందిన అల్లూరు కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నవ్యాంధ్రప్రదేశ్ రజక సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు జగదీష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపికైన కృష్ణవేణిని రజక నేతలు ములగనూరు శైల పల్లవి హేమంత్ సాయి లహరి తదితరులు పాల్గొని ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## “శ్రీ జ్వాలాముఖి దేవస్థానం ఆలయ బోర్డు” చైర్ పర్సన్ ‘కోడూరు రాజేశ్వరి’ ప్రమాణ స్వీకారం



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 17

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీర్వాదంతో మండలంలోని వరిగొండ గ్రామం శక్తి స్వరూపిణి శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానం ఆలయ బోర్డ్ చైర్ పర్సన్ గా నియమింపబడ్డ స్థానిక నేత సోమిరెడ్డికి ముఖ్య అనుచరుడు విజయ డైరీ డైరెక్టర్ ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న కోడూరు శ్రీనివాసుల రెడ్డి (చిన్న బాబిరెడ్డి) సతీమణి కోడూరు రాజేశ్వరి ప్రమాణ స్వీకారం సోమవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఆలయ కమిటీ పేర్కొన్నారు

## మోతుకూరి సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో రైతులకు అన్నదాన కార్యక్రమం

### నారా లోకేష్ బాబు స్ఫూర్తితో



ఐరాల , ఆగస్టు 17 : స్వర్ణ సాగరం

ఐరాల,రైతులకు ప్రజలకు అందజేస్తున్న ఆదివారం మధ్యాహ్న భోజనం. ఐరాల మండలం పొలకల సంత గేట్ నందు రైతులు,ప్రజల కోసం సంత రోజు ఐరాల మండల తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో,ప్రముఖ పారిశ్రామిక వేత్త సన్నపనేని వెంకటేష్ నాయుడు,యువ నాయకుడు భగవాన్ చౌదరి, పర్యవేక్షణలో నిర్విరామంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నేడు 18 వ వారం కి చేరుకుంది.ఈ అన్నదాన కార్యక్రమం కి నిరంతరం సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు కోవూరి రాజశేఖర్ నాయుడు, బొబ్బా సోమశేఖర్ నాయుడు,జగదీష్ చౌదరి,కూసి శశి కుమార్, చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అర్హత గల దివ్యాంగుల పెన్షన్లను తొలగించవద్దు

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 17**

అర్హత గల దివ్యాంగుల పెన్షన్ ను ప్రభుత్వం తొలగించవద్దని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని కోరారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పెంక్షన్స్ కోల్పోయిన దివ్యాంగుల సమస్యలను ఆదివారం ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం దివ్యాంగులు పెన్షన్ పొందేందుకు వారి అంగవైకల్య శాతం తక్కువగా ఉందని, అనర్హులుగా ప్రకటిస్తూ వారి పెన్షన్లు తొలగించడం సబబు కాదని అన్నారు. అంగవైకల్యం ఎక్కువగా ఉన్న దివ్యాంగుల పెన్షన్స్ ప్రభుత్వం తొలగించకుండా అర్హులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పెన్షన్స్ నిలుపుదల చేసిన దివ్యాంగులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించుకుని, దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారని, కనిగిరి ప్రాంతం నుండి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఏరియా వైద్యశాలలకు వెళ్లాలంటే దివ్యాంగులు వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు. కనిగిరిలోనే దివ్యాంగులకు వారి అంగవైకల్య శాతాన్ని నిర్ణయించేలా ప్రత్యేక సదరన్ క్యాంపులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కృష్ణ అష్టమి వేడుకలు



**స్వర్ణ సాగర్‌బుచ్చినాయుడు కండ్రిగ**

మండలంలోని కాంపాళ్యం పంచాయతీలోహ్రశ్రీకృష్ణఅష్టమి సందర్భంగా జరుగు శ్రీకృష్ణకల్యాణోత్సవంలో భాగంగా కాంపాలెంహాగ్రామ పంచాయతీకి ఆదివారం సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రాం క్రూ ఆర్గనైటర్ శంకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కృష్ణ మందిరంలో దేవుని ఆశీస్సులు తీసుకొని పూజలు నిర్వహించారు.. అనంతరం అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న పాలకులు నరుకూరు సిఐటియు

## 4వ మహాసభలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ విమర్శ




**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 17**

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటుపరంగా మార్చడాన్ని జిల్లా సిఐటియు అధ్యక్షులు టి వి విప్రసాద్ విమర్శించారు. ఆదివారం నరుకూరు జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎస్.కె మస్తానమ్మ అధ్యక్షత వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కేంద్రంలో బిజెపి అధికారంలో కి రావడంతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరంగా మార్చడాన్ని దుయ్యబట్టారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్స్ అమలుపరిచేందుకు చేస్తున్న ప్రయత్నాలను సిఐటి యు ద్వారా తిప్పి కొడుతున్నట్లు వివరించారు. ఈ మహాసభలో 27 మందితో సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ మస్తానమ్మ కార్యదర్శిగా మారు బోయిన రాజా కోశాధికారిగా మధుసూధనమ్మ గౌరవ అధ్యక్షులుగా ఈపూరు లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆశా వర్కర్స్ యూనియన్ నేతలు ఆటో యూనియన్ ప్రతినిధులు భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# కోట బీసీ గురుకులం విద్యార్థులచే వెట్టి చాకిరీ

### పుస్తకం పట్టాల్సిన చేతులతో పిండి పిసికిస్తున్న బీసీ గురుకులం ప్రిన్సిపాల్

### వేకువజామున 5 గంటల నుండే వంట పనులలో చిన్నారులు

### ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి తల్లిదండ్రుల డిమాండ్

### మేము విద్యార్థుల రక్తం తాగటం లేదు పనులు చేపిస్తున్నాం అంతే..! పి.ఈ.టి








**కోట స్వర్ణసాగరం ఆగస్టు 17**

తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేక ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో తమ బిడ్డలను చేర్పిస్తే బాగా చదివి ప్రయోజకులు అవుతారని ఎదురుచూసే తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతుంది. మంచి విద్యాబోధన అందించి క్రమశిక్షణలో నడిపించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్న ఘటన ఆదివారం కోట మండలం కోటలోని బీసీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. పుస్తకాలు పట్టాల్సిన విద్యార్థులు చేత వేకువజామున 5 గంటల నుండే గురుకులం ప్రిన్సిపల్, వార్డెన్, సిబ్బంది కలిసి చపాతి పిండి పిసికిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. తమ బిడ్డల చేత వెట్టి చాకిరి చేపిస్తున్నారని సమాచారాన్ని అందుకున్న తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తే తమ బిడ్డలకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయనే భయంతో కోటలోని విలేకరికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న విలేకరి గురుకుల పాఠశాలలోకి వెళ్లి చూడగా సుమారు 60 మంది విద్యార్థులు గోధుమ పిండితో పూరీలకు సిద్ధం చేస్తున్నారు. గురుకులంలో పనిచేసే పి.ఈ.టి వంట గదిలోకి వచ్చి విలేకరులతో మాట్లాడుతూ మేము విద్యార్థుల రక్తం తాగడం లేదు కేవలం పని మాత్రమే చేయిస్తున్నాము, మాకు రోజు 20 మంది విద్యార్థుల చేత పనిచేపిచ్చుకునే అధికారం ఉందని సమాధానం ఇచ్చారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# నీటి సమస్యను పరిష్కరించుటమే లక్ష్యం



## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 17**

నీటి సమస్యను పరిష్కరించడమే ముఖ్య లక్ష్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా ప్రజల ఫిర్యాదు మేరకు ఆదివారం కనిగిరి పట్టణంలోని 13వ వార్డులో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోగా గత కొన్ని రోజుల నుండి నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం, పట్టించుకునే వారు లేకపోయారని, గృహ అవసరాలు నీటి కోసం బోర్ల ద్వారా మాత్రమే ఆధారపడి ఉన్నాము అవి కూడా చెడిపోయి నీరు లేకా ఇబ్బంది పడుతున్నని చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి అధికారులను పిలిపించి త్వరితగతన నీటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు అయినా నీటి సమస్య విద్యుత్ సమస్య పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రిజ్వాన ఖాలక్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు మున్సిపాలిటీ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ లో కోతులు వడ్డించే వింత రెస్టారెంట్!

## చిన్నారులకు ప్రవీణ్ కుమార్ వినోదాత్మక బోధన.





**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 17**

కనిగిరి కాకి పిచ్చుక పాఠశాల నందు ఆదివారం కోతులు వడ్డించే వింత రెస్టారెంట్ గురించి చిన్నారులు తెలుసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జపాన్ దేశంలో ఉట్స్ నోమియా పట్టణంలో కోతులు వడ్డించే రెస్టారెంట్ ఉందని, దాని పేరు కయబుకియా టవేర్న్ రెస్టారెంట్ అని ప్రపంచంలో ఇంకెక్కడ ఇటువంటి రెస్టారెంట్ లేదని అన్నారు. కస్టమర్లు టేబుల్ దగ్గర కూర్చుంటే, కోతులు ఆర్డర్ తీసుకువచ్చి, డ్రింక్స్, టవెల్స్, స్నాక్స్, బిర్యానీలు వడ్డిస్తాయి. వీటికి మానవుల్లాంటి యూనిఫామ్ కూడా వేస్తారు. చాలామంది పర్యాటకులు కేవలం ఈ కోతులు వడ్డించే అనుభూతి కోసమే ఇక్కడికి వస్తారు. ఈ రెస్టారెంట్ కి వచ్చిన వారందరూ ఆ కోతులతో ఫోటోలు సెల్ఫీలు దిగి ఆనందపడతారు. భోజనప్రియులు భోజనం చేసిన తర్వాత కోతులకు బహుమానంగా డబ్బులతో పాటు ఉడకబెట్టిన సోయాబీన్స్ ని కూడా ఇస్తారని ఆయన వివరించారు. అదేవిధంగా థాయిలాండ్, మలేషియా దేశాల్లో కోతులకు చిన్నప్పటినుంచే కొబ్బరి చెట్లనుంచి కొబ్బరి బోండాలు దించడానికి ట్రైనింగ్ ఇస్తారు. ఈ శిక్షణలో చెప్పిన పని చెప్పినట్లుగా చేసిన కోతులకు బహుమానంగా అరటి పళ్ళు, యాపిల్ పండ్లు, ద్రాక్ష పండ్లను అందజేస్తారు. అన్ని దేశాలలో కొబ్బరి చెట్లనుంచి కొబ్బరి బోండాలు దించడానికి మనుషుల్ని ఉపయోగిస్తారు, ఈ విధంగా మనుషుల్ని ఉపయోగించడం వలన చాలా సమయము, డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుందని, అప్పుడప్పుడు మనుషులు కొబ్బరి చెట్ల మీద నుంచి పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మలేషియా థాయిలాండ్ దేశాల్లో కోతులకు శిక్షణ ఇవ్వటం వలన కొబ్బరి చెట్లు నుంచి కొబ్బరిబోండాలను దించిన తర్వాత ఒక చెట్టు నుంచి మరో చెట్టుకి దూకుతూ కోతులు అన్ని కొబ్బరి బొండాలను దించుతున్నాయి. ఇలా ఆ రెండు దేశాలు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో కొబ్బరి బొండాలను దించుకొని ఎక్కువ ధరకు అమ్ముకుంటూ చాలా లాభాలను పొందుతున్నారని వివరించారు. మన భారతదేశంలో కూడా సర్కస్ లు, జంతు ప్రదర్శనశాలలు మనుగడ కోల్పోయాయని వారు కూడా కోతులకు ఈ విధమైన శిక్షణ ఇచ్చి అధిక లాభాలు పొంది దేశ ప్రగతికి తోడ్పడాలని ఆయన కోరినారు.

అనంతరం చిన్నారులు సాంప్రదాయ ఆటలాడి ఉత్సాహంగా నృత్యాలు చే సినారు ."పిల్లికి చెలగాటం – ఎలుకకు ప్రాణ సంకటం " అనే సామెతను దృశ్య రూపంలో ప్రదర్శించినారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌లో అడ్డంకులు - ఐదుగురిపై కేసు,



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి అటవీ పరిధిలోని పల్లం సెక్షన్, మన్నవరం బీటు, ఇనగలూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో క్యాంప -కా పథకం కింద ఈ సంవత్సరం 50 హెక్టార్లలో ప్లాంటేషన్ పనులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అటవీ క్షేత్రాధికారి లోకేష్ తెలిపారు.

ఈ పనులు జరుగుతుండగా, సింహాచలకండ్రిగ గ్రామానికి చెందిన కొంతమంది వచ్చి "మా భూమి" అంటూ పనులను అడ్డుకున్నారని ఆయన తెలిపారు. గతంలో వారికి డీకేటీ పట్టాలు జారీ అయినప్పటికీ, 2010లో హైకోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించగా, ఆ పట్టాలు రద్దయి భూమి పూర్తిగా అటవీ శాఖ ఆధీనంలో ఉందని తేలిందని వివరించారు. అయినా 11వ తేదీన ప్లాంటేషన్ సమయంలో గ్రామస్తులు మళ్లీ అడ్డుకోవడంతో పాటు అధికారులపై దౌర్జన్యానికి దిగారని, దీంతో సింహాచలకండ్రిగ గ్రామానికి చెందిన కసుమూరి కోటయ్య, పామర్తి సాంబశివయ్య, తక్కిళ్లపాటి తిరుపాలయ్య, బండి ప్రసాద్, కసుమూరి శంకరయ్యలపై అటవీ చట్టం, బిఎన్ఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేశామని చెప్పారు. వారిని త్వరలో అరెస్ట్ చేసి రిమాండుకు పంపనున్నట్లు తెలిపారు. అదనంగా, వచ్చే వారంలో రెవెన్యూ%-పోలీసు-ఫారెస్ట్ సంయుక్త బృందం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్లాంటేషన్ పనులు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో అనుమతి లేకుండా ప్రవేశించడం, పనులు అడ్డుకోవడం నేరమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి ఎ. గిరీశం, బీటు అధికారి పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో బలహీన వర్గాల అభివృద్ధి

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్.



స్వర్ణ సాగరం డోర్నకల్,ఆగస్టు 17

బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, అన్నారు. ఆదివారం మండలంలోని హూన్య తండా,లింబ్యతండ గ్రామాల్లో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్, డీజే బానోత్ శ్రీనివాస్, చింగు ఆధ్వర్యంలో ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్ర నిర్వహించారు. ముందుగా హూన్యతండ గ్రామ పరిధిలో నాలుగు తండాలో యాత్ర నిర్వహించి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా లింబ్యతండ గ్రామంలో యాత్ర నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో పేదలందరికీ సన్నబియ్యం, ఇందిరమా ఇండ్లు, భూ సమస్యల పరిష్కారానికి భూభారతి, రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఉచిత బస్ ప్రయాణం మరెన్నో సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా ప్రతి కార్యకర్త కష్టపడి సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అంది విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దిశా కమిటీ సభ్యులు గుగులోతు లాలు నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా కాశిరాం నాయక్, ఆంగోత్ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశం శేఖర్, మాజీ ఎంపీటీసీ భూక్య శ్రీనివాస్ నాయక్, శెట్టి వెంకన్న, బానోతు రామ నాయక్, బానోత్ కోబాల్ నాయక్, బానోత్ గోవింద్ నాయక్, బానోతు దేవ్ సింగ్ నాయక్, భూక్యా శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు జర్పుల బంటి, బానోత్ కృష్ణ, వినోద్, తాళ్ల రాము, బార్మాత్ రవి, బాలకృష్ణ, రమేష్, మాన్సింగ్ బాపూజీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విసికే పార్టీ జాతీయ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



నాగలాపురం స్వర్ణ సాగరం ఆగస్టు 17 :

సిద్ధంబరం నెంబర్ ఆఫ్ పార్లమెంట్ విసికే పార్టీ అధ్యక్షుడు డాక్టర్ తొల్ తిరుమావలవన్ 63వ జన్మదిన వేడుకలు నాగలాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వీసీకే పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది,నాగలాపురం పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాగలాపురం మండల వి సి కే యువ నాయకులు తరపన పూలమాలవేసి,కేక్ కోసి,చాక్లెట్లు, స్వీట్ పంచిపెట్టి ఘనంగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో వి సీ కే పార్టీ మండల నాయకులు డాక్టర్ తమిళరసన్, అన్నమలై,డి. ప్రశాంత్,టి.సూర్య,అజిత్, నాగరాజ్,మార్టిన్,ప్రకాష్,రియాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజీఎం హాస్పిటల్స్‌లో ఘనంగా ఆర్ఎంపి డాక్టర్స్ ఆత్మీయ సమ్మేళనం,



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే సంప్రదాయంలో భాగంగా శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆవరణలో ఆదివారం ఆర్ఎంపి డాక్టర్స్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కె వి బి పురం , నాయుడుపేట, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, ఏర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల నుండి సుమారు 150 మంది ఆర్ఎంపి డాక్టర్లు హాజరయ్యారు. సమ్మేళనంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా వైద్యరంగంలో అనుభవాలు పంచుకోవడమే కాకుండా, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించే మార్గాలపై చర్చించుకునే అవకాశం దొరుకుతుందని అన్నారు. ఆర్ఎంపి ల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే వేదికగా ఇది నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం హాస్పిటల్స్ ఆతిథ్యమిస్తూ అన్ని వసతులు కల్పించినందుకు హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తేనెటీగల దాడిలో 30మందికి గాయాలు



గుడిపాల మండలంలోని బసవాపల్లి గ్రామంలో ఒక్క ఫంక్షన్ జరుతుండగా గ్రామస్తులు పై తేనెటీగలు దాడి చేయగా 30 మందికి గాయాలయ్యాయి. బసవాపల్లిలోని ఒక్క ఫంక్షన్ హాల్లో జరుగుతున్న శుభకార్యానికి గ్రామస్తులు హాజరయ్యారు. పక్కనే చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా ఫంక్షన్ హాల్లో ఆవరణలో వెళ్లి సుమారు 30 మందిపై దాడి చేసి కుట్టాయి. వారిని 108 వాహనంలో గుడిపాల PHC కి తరలించి మెరుగుయైన వైద్య సేవలు అందించారు.

# తుంబకుప్పం లో మహాభారత యజ్ఞంలో ఆఖరి ఘట్టం దుర్యోధన వద కార్యక్రమం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఆగస్టు 17





బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామంలో జరుగుతున్న మహాభారతం ఆఖరిరోజున దుర్యదని వద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తుంబకుప్పం ఎస్టేట్ మాజీ జమిందార్ గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ బి.కే.నరసింహులు నాయనివారి మనవడు బంగారుపాలెం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు శ్రీ బి.కే.గిరిబాబు శ్రీమతి బి.కే.త్రివేణి ముని మనవడు చిరంజీవి బి.కే.ప్రశాంత్ ముని మనవరాలు చిరంజీవి బి.కే.జ్ఞాన సుప్రియ అన్నదాన కార్యక్రమం జరిపించినారు, హరికథ భాగుతారని వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆ ద్రౌపతి మాత ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదంంచాలని కోరి ప్రార్థించింది, దుర్యోధన కార్యక్రమాన్ని మంగళ వంశస్థులు కే.జగన్నాథ్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా పాల్గొన్నారు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ శ్రీ అన్నామల్ రెడ్డి , పి. హేమచంద్రారెడ్డి, తుంబకుప్పం కస్టర్ఇంచార్జ్, బంగారుపాలెం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు కే.రమేష్ , కే. మదన్ మోహన్, గుండ్లపల్లి కృష్ణ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్యోధన కార్యక్రమం అందరిని ఆకర్షించింది

# మొగిలి మిట్టూరు పాఠశాలలో గెట్ టూగేదెర్ కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 17

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి మిట్టూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1994-95వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకోవడం జరిగింది. వారు చదుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు.

# వృద్ధురాలిపై పైశాచిక దాడి,



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని మానవత్వాన్ని మరిచిపోయే రీతిలో వృద్ధురాలిపై దారుణ దాడి జరిగిన ఘటన తొట్టంబేడు మండలంలోని చేమూరు పంచాయితీ హరిజనవాడలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితురాలు గాలి వెంకటమ్మ (65) తన ఇంటి వద్ద ఒంటరిగా మంచంపై విశ్రాంతి తీసుకుంటుండగా, ఆమె కోడలి తమ్ముడు ఉపేంద్ర అక్కడికి వచ్చి ఎలాంటి కారణం లేకుండా పైశాచికంగా దాడి చేశాడు. స్థానికుల సమాచారం ప్రకారం - వెంకటమ్మ కుమారుడు గురవయ్య, కోడలు పార్వతమ్మ దాంపత్య జీవితంలో కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. తరచూ గొడవలు జరుగుతుండటంతో పార్వతమ్మ ఇల్లు విడిచి తన బంధువుల వద్దకు వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆమె తమ్ముడు ఉపేంద్ర శనివారం గ్రామానికి వచ్చి, వెంకటమ్మపై దాడి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దాడిలో వెంకటమ్మ తీవ్రంగా గాయపడటంతో బంధువులు వెంటనే ఆమెను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సకు చేరవేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ - "ఓ వృద్ధురాలిపై ఇలా దారుణంగా దాడి చేయడం మానవత్వానికి మచ్చ" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన ఉపేంద్రను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై తొట్టంబేడు ఎస్సై బలరాం స్పందిస్తూ - "వృద్ధురాలిపై దాడి జరిగినట్లు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. గ్రామంలో జరిగిన ఈ ఘోర సంఘటనతో స్థానికులు భయాందోళనకు గురవగా, వృద్ధులు, మహిళలు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 1986- 87 పూర్వ విద్యార్థుల అపూర్వ విద్యార్థుల కలయిక.



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 17

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్ల కట్టమంచి ప్రభుత్వ పాఠశాలలో 1986 - 87 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సుమారు 50 మంది వరకు విద్యార్థిని విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. తదుపరి సరస్వతి పూజతో ప్రారంభించారు. మూడవసారి ఇలా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ స్నేహభావంతో ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. చీకూరిపల్లికు చెందిన జయరాం తోటి స్నేహితుడు సంవత్సర క్రితం చనిపోవడంతో ఇతనికి తోటి విద్యార్థిని విద్యార్థులు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రసంగిస్తూ, తోటి స్నేహితుల కు ఎటువంటి కష్టం కలిగిన ముందుండి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకోవాలని వారు తెలిపారు.

# కావడి మొక్కులు చెల్లించిన జడ్పీటిసి వి .సుచిత్ర కన్నయ్య నాయుడు







ఐరాల , ఆగస్టు 17: స్వర్ణసాగరం

ఐరాల మండలం ఆడి కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఐరాల మండలం జడ్పీటిసి సుచిత్ర మొక్కులు చెల్లించుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో పసుపు చీర ధరించి సుబ్రహ్మణ్యస్వామి వ్రతం ఆచరించిన ఆమె పుష్పాలతో అలంకరించిన కావడి ఎత్తారు. రాష్ట్ర సరిహద్దులు ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి దర్శించుకుని కావడీ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న అనంతరం మొక్కుబడి చెల్లింపుగా వెండి శూలా యుధాన్ని హుండీలో వేసి మొక్కు చెల్లించుకున్నారు. ఆమెతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అండర్ బ్రిడ్జిలో మురికి నీళ్ల ప్రవాహం

## - ఈత కొడుతున్న వాహనాలు - సైడ్ కాలువలు ఇసుకమేటలు



స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 17

మున్సిపాలిటీలోని న్యూ నెహ్రూ స్ట్రీట్ వెళ్లే దారిలో అండర్ బ్రిడ్జి మురికి నీళ్ల ప్రవాహంతో చిత్తడిగా మారింది. ఆ దారి గుండా ప్రయాణించే వాహనదాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అండర్ బ్రిడ్జి ఇరువైపులా వృధా నీళ్లు ప్రవహించే కాలువలు ఇసుకతో నిండుకున్నాయి. దీంతో నీరు అండర్ గ్రౌండ్ లో నిలిచి రహదారి బురదమయంగా మారింది. అలాగే వీధి దీపాల కాంతులు లేకపోవడంతో అంధకారం అలుముకుంది .సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా క్లీనింగ్ జరిపి వీధిదీపాల మరమతులు జరపాలని కోరుతున్నారు.

బిజినెస్

# రుణగ్రహీతలకు ఎస్బీఐ షాక్

## గృహ రుణాలపై పావు శాతం వడ్డీ పెంపు




**న్యూఢిల్లీ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు షాకిచ్చింది. నూతనంగా గృహ రుణాలను తీసుకునేవారికి అధికం భారం మోపుతున్నది. గృహ రుణాలపై వడ్డీరేటును పావు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం ఈ నెల 1 నుంచి అమలులోకి వచ్చినట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడబోతున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ గృహ రుణాలపై %×త్వతీవర్ త్ఖ్వ%7.50 శాతం నుంచి 8.70 శాతంగా ఆఫర్ చేస్తున్నది. గతంలో 7.50 శాతం నుంచి 8.45 శాతంగా ఉన్నది. తక్కువ సిబిల్ స్కోర్ ఉండేవారికి అధిక వడ్డీరేటుకు గృహ రుణాన్ని అందించనున్నది. ఈ వడ్డీరేట్ల పెంపు కొత్తగా తీసుకునే రుణాలకు మాత్రమే వర్తించనున్నదని, పాత వాటికి వర్తించదని బ్యాంక్ స్పష్టంచేసింది.

**ఆర్బీఐ వడ్డించకపోయినప్పటికీ**

రిజర్వుబ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ ఎస్బీఐ మాత్రం వడ్డీరేట్లను పెంచడం విశేషం. రెపోరేటును 5.55 శాతంగా ఉంచిన విషయం తెలిసిందే. ఎస్బీఐ తీసుకున్న నిర్ణయంతో ఇతర బ్యాంకులు కూడా గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవర్‌డ్రాఫ్ట్ ఫెసిలిటీ కలిగిన గృహ రుణంపై వడ్డీరేటు 7.75 శాతం నుంచి 8.95 శాతంగా వసూలు చేస్తున్నది. అలాగే టాప్-అప్ రుణాలపై బ్యాంక్ 8 శాతం నుంచి 10.75 శాతం చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నది. ఉదాహరణకు 20 ఏండ్ల కాలపరిమితితో రూ.30 లక్షల గృహ రుణం తీసుకునేవారు 8.45 శాతం వార్షిక వడ్డీతో రూ.25,830 ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ వడ్డీరేటు 8.70 శాతానికి పెంచడంతో ఈఎంఐ రూ.26,278కి చెల్లించాల్సివుంటుంది. అంటే నెలకు రూ.450 అదనంగా చెల్లించాల్సివుంటుంది. అంటే మొత్తం గృహ రుణంపై లక్ష రూపాయలు చెల్లించాలి. తక్కువ స్థాయి రుణాలతోపాటు రూ.50 లక్షలకు పైగా రుణాలు తీసుకున్నవారికి కూడా భారం పడనున్నది.

**యూనియన్ బ్యాంక్ కూడా..**

మరో ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ కూడా గృహ రుణాలపై వడ్డీరేటును పది బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో గతంలో 7.35 శాతంగా ఉన్న గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతానికి ఎగబాకింది.

**ఎంసీఎల్ఆర్‌ని తగ్గించిన పలు బ్యాంకులు**

ఎస్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఒకవైపు గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచిన బ్యాంక్..మరోవైపు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండింగ్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ నూతన రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొంది. దీంతో ఒక్కరోజు, నెల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటు 7.95 శాతం నుంచి 7.90 శాతానికి దించింది. అలాగే నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.8 శాతం నుంచి 8.75 శాతానికి దించిన బ్యాంక్..రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై రేటును 8.85 శాతం నుంచి 8.80 శాతానికి తగ్గించింది. ఎస్బీఐతోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) కూడా ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. దీంట్లో బీవోబీ ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. దీంతో నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.3 శాతం నుంచి 7.95 శాతానికి దించిన బ్యాంక్..ఆరు నెలల రుణాలపై రేటు 8.75 శాతం నుంచి 8.65 శాతానికి, ఏడాది రుణాలపై రేటును 8.8 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.9 శాతంగా ఉన్నది. అలాగే ఒక్కరోజు, మూడు నెలల రుణాలపై రేటును 15 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రుణ రేటు 7.95 శాతానికి దిగొచ్చింది. దీంతోపాటు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కూడా ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఏడాది రుణాలపై వడ్డీరేటును 8.9 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.70 శాతానికి తగ్గించింది. జఅలాగే నెల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.3 శాతానికి, మూడు నెలల రుణాలపై రేటును 8.45 శాతానికి తగ్గించింది. మరో ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టడంతో వడ్డీరేటు 8.90 శాతానికి తగ్గింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ మధ్యకాలంలో రిజర్వుబ్యాంక్ రెపోరేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు అందించాలనే ఉద్దేశంతో బ్యాంకులు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

## యమహా నయా స్కూటర్..
## గరిష్ఠ ధర రూ.1.02 లక్షలు



**చెన్నై, ఆగస్టు 16:** యమహా దేశీయ మార్కెట్లోకి హైబ్రిడ్ స్కూటర్‌ను పరిచయం చేసింది. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఐదు రకాల్లో లభించనున్నది. ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్, రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌లు అడ్వాన్స్ స్మార్ట్ ఫీచర్స్, ట్కస్టైలిష్ లుక్‌తో తయారు చేసింది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.79,340 నుంచి రూ.1,02,790 ధరల్లో లభించనున్నాయి. స్మార్ట్ మోటర్ జనరేటర్ టెక్నాలజీ, సైలెంట్ స్టార్ట్ అండ్ స్టాప్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.

## తగ్గనున్న బీమా ప్రీమియం!..
## జీఎస్టీని తగ్గించేయోచనలో కేంద్రం




**న్యూఢిల్లీ :** జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర సర్కార్ తీసుకున్న కీలక నిర్ణయం సామాన్యులకు సైతం భారీ ఊరట లభించబోతున్నది. ఈ నిర్ణయంతో పలు రకాల ఉత్పత్తుల ధరలు తగ్గనుండటంతోపాటు బీమా పాలసీల ధరలు కూడా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న నరేంద్ర మోదీ సర్కార్..దీనిని 5 శాతానికి కుదించేయోచనలో ఉన్నది. దీంతో ఈ రెండు రకాల పాలసీలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగడంతోపాటు బీమా ప్రీమియం చెల్లింపులు తగ్గనున్నాయి. బీమా ప్రీమియంలపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించాలని బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి సూచించిన విషయం తెలిసిందే. 2047 నాటికి భారతీయులందరికి బీమా ఉండాలనే నినాదంతో ముందుకు సాగుతున్న ఐఆర్‌డీఏఐ..ఈ జీఎస్టీ తగ్గింపు కొంతలో కొంత మేలు చేయనున్నది. బీమా ప్రీమియంపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించాలని సూచించింది.

**తగ్గిన బీమా వినిమయం**

బీమా పరిధిని మరింత విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు చేస్తున్న ప్రయోజనాలు బెడిసికొడుతున్నాయి. గతంలో నాలుగు శాతంగా ఉన్న బీమా వినిమయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.7 శాతానికి పరిమితమైంది. దీంట్లో నాన్-లైఫ్ వినిమయం ఒక్క శాతంగా ఉండగా, లైఫ్ ఇన్సూరెన్స్‌లు 3 శాతంగా నమోదయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.2, 101 కోట్ల జీఎస్టీని వసూలు చేసిన బీమా సంస్థలు..2023-24 నాటికి రూ.16,398 కోట్ల ఆదాయాన్ని వసూలు చేశాయి.

# గూగుల్‌లో పర్సనల్ ఇంటర్వ్యూలు: సుందర్ పిచాయ్

ఒకప్పుడు ఇంటర్వ్యూ అంటే.. ముఖాముఖి నిర్వహించేవాళ్ళు. టెక్నాలజీ పెరిగిన తరువాత వర్చువల్ విధానంలో ఇంటర్వ్యూలు చేయడం మొదలైంది. ఈ విధానం ద్వారా ఇంటర్వ్యూలు జరిపితే.. కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. కాబట్టి వర్చువల్ విధానంలో జరిగే ఇంటర్యూలపై గూగుల్ సీఈఓ కీలక వ్యాఖ్యలు చేశారు. వర్చువల్ విధానంలో ఇంటర్యూలు నిర్వహిస్తుంటే అభ్యర్థులు కొందరు మోసం చేస్తున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికే గూగుల్ కంపెనీలో మళ్ళీ వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు 'సుందర్ పిచాయ్' పేర్కొన్నారు. ఏఐ వినియోగం పెరుగుతున్నందున వర్చువల్ ఇంటర్వ్యూలు సమంజసం కాదని కంపెనీలోని ఉద్యోగులు కూడా డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. వర్చువల్ ఇంటర్వ్యూల ద్వారా.. ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేయడం సులభం. అంతే కాకుండా శ్రమ, వ్యయం కూడా తగ్గుతాయి. అయితే కొందరు మోసం చేయడం మొదలు పెట్టారు. దీనిని దృష్టిలో ఉంచుకునే.. ఇంటర్వ్యూ చేయదలచిన అభ్యర్థిని, కనీసం ఒక్కసారైనా వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేయాలని నిర్ణయించుకున్నట్లు సుందర్ పిచాయ్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సమస్య ఎదుర్కొంటున్న కంపెనీల జాబితాలో గూగుల్ మాత్రమే కాకుండా.. అమెజాన్, ఆంత్రోపిక్ , సిస్కో, మెకిన్సే వంటి కంపెనీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం పరిస్థితులను చూస్తుంటే.. కంపెనీలన్నీ వర్చువల్ ఇంటర్వ్యూ విధానానికి మెల్లగా చరమగీతం పాడేసి, మళ్ళీ వ్యక్తిగత ఇంటర్వ్యూలకే ప్రాధాన్యత




ఇచ్చే అవకాశం ఉంటుందని స్పష్టంగా తెలుస్తోంది.

# బరిలో బుమ్రా!.. ఆసియాకప్ టోర్నీ

స్పోర్ట్స్

## ఆసియాకప్ టోర్నీకి అందుబాటులో
## శ్రేయాస్, జితేశ్‌కు అవకాశం

ముంబై: ఆసియా కప్ టోర్నీకి భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే ఆసియా కప్ కోసం మంగళవారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేయనుంది. అయితే గాయాలతో సహవాసం చేస్తున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ టోర్నీకి అందుబాటులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీన్ని మరింత బలపరుస్తూ టోర్నీకి అందుబాటులో ఉండబోతున్నట్లు సెలెక్టర్లకు సమాచారమిచ్చినట్టు జాతీయ వార్తా సంస్థలు తమ కథనాల్లో ప్రముఖంగా పేర్కొన్నాయి. దీంతో వెస్టిండీస్ వేదికగా ముగిసిన టీ20 ప్రపంచకప్ టోర్నీ తర్వాత బుమ్రా మళ్లీ టీమ్‌ఇండియా తరఫున టీ20లు ఆడనున్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో ముందుగా అనుకున్నట్లుగానే ఐదు మ్యాచ్‌ల్లో మూడింటికే పరిమితమైన బుమ్రా.. ఆసియా కప్‌లో బరిలోకి దిగితే భారత్ పేస్ దళం మరింత పదునెక్కే అవకాశముంది. ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్న సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేని లోటును బుమ్రాతో పూడ్చేందుకు సెలెక్టర్లకు ఇది మంచి అవకాశం. దీనికి తోడు కీలక సమయాల్లో ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేయడంలో ముందుండే బుమ్రా జట్టులో ఉండటం అదనపు బలం కానుంది. భవిష్యత్ సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని బుమ్రాను సెలెక్టివ్‌గా ఆడిస్తున్న టీమ్ మేనేజ్‌మెంట్ అందుకు తగ్గట్లు నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. టీ20ల్లో ప్రస్తుతం అర్ష్‌దీప్‌సింగ్ ప్రధాన బౌలర్‌గా కొనసాగుతుండగా, హర్షిత్ రానా కీలకంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే ఇటీవలి ఐపీఎల్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు ప్రసిద్ధ్ కృష్ణ బెర్తులు దక్కించుకునే అవకాశాలను కొట్టిపారేయలేం. మొత్తంగా స్లో పిచ్‌లకు చిరునామా అయిన యూఏఈలో బౌలింగ్ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొన్నది.



**శ్రేయాస్, జితేశ్‌కు చాన్స్:**

ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన శ్రేయాస్ అయ్యర్, జితేశ్‌శర్మ తిరిగి టీమ్‌ఇండియా టీ20 జట్టులోకి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్‌లో పంజాబ్ జట్టును అయ్యర్ ముందుండి నడిపిస్తే లోయార్డర్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏండ్లలో తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలువడంలో జితేశ్ కీలకంగా వ్యవహరించాడు. ఒకవేళ వీళ్ల ఇద్దరిని టీమ్‌కు ఎంపిక చేస్తే అదే సమయంలో ఆల్‌రౌండర్ శివమ్‌దూబే, హార్డ్‌హిట్టర్ రింకూసింగ్‌ను పక్కకు తప్పించాల్సి ఉంటుంది. స్పిన్ బౌలింగ్‌లో ధాటిగా ఆడటంలో దిట్ట అయిన శివమ్ దూబేతో శ్రేయాస్‌కు పోటీ నెలకొన్నది. తనదైన రోజున ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో దూకుడుగా ఆడటంలో శ్రేయాస్ ముందంజలో ఉంటాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు రిజర్వ్ వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తున్న ధృవ్‌జురెల్‌ను తప్పించి అతని స్థానంలో జితేశ్‌ను తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కీలకమైన లోయార్డర్‌లో ఆఖరి వరుస బ్యాటర్లతో కలిసి దూకుడుగా ఆడటంలో జురెల్ కంటే జితేశ్ ఒకింత ముందున్నాడు.

**గిల్, జైస్వాల్ వచ్చేనా!**


శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ టీ20 టీమ్‌లోకి రావడంపై సందిగ్ధత నెలకొన్నది. ఈ మధ్యే ఇంగ్లండ్‌తో ముగిసిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో మెరుగ్గా రాణించిన గిల్, జైస్వాల్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఒకవేళ ఆసియా కప్ టీమ్‌కు గిల్, జైస్వాల్‌ను పరిగణనలోకి తీసుకుంటే కొద్ది రోజుల తేడాతో స్వదేశం వేదికగా వెస్టిండీస్‌తో మొదలయ్యే టెస్టు సిరీస్‌కు ఎక్కువ సమయం దొరకకపోవచ్చు. సెప్టెంబర్ 28తో ఆసియా కప్ ముగుస్తుండగా, అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లో విండీస్‌తో తొలి టెస్టు మొదలుకానుంది. ఈ నేపథ్యంలో రానున్న సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని టెస్టు టీమ్‌లో కీలకమైన గిల్, జైస్వాల్‌ను ఆసియా కప్‌నకు ఎంపిక చేయకపోవచ్చనే వార్తలు వెలువడుతున్నాయి. మొత్తంగా మంగళవారం జరిగే సెలెక్షన్ కమిటీ సమావేశం ద్వారా వీటన్నింటికి సమాధానం దొరకనుంది. చీఫ్ కోచ్‌గా గౌతం గంభీర్ పగ్గాలు చేపట్టిన తర్వాత జరిగిన 15 టీ20ల్లో టీమ్‌ఇండియా 13 విజయాలు సొంతం చేసుకుంది. దీనికి తోడు వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వనున్న క్రమంలో ప్రస్తుత కోర్‌టీమ్‌లో భారీ మార్పులు ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆసియాకప్ రేసులో గిల్ కంటే అతడే ముందున్నాడు: అశ్విన్




ఆసియాకప్-2025 టీ20 టోర్నీ సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ప్రారంభం కానుంది. ఈ మార్క్యూ ఈవెంట్ కోసం భారత జట్టును అజిత్ అగర్కార్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకట్రెండు రోజుల్లో ప్రకటించే అవకాశముంది. అయితే ఈ టోర్నీకి భారత జట్టులో యవ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు చోటు ఇవ్వాలని లెజెండరీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ సూచించాడు. కాగా టీమిండియా హెడ్‌కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టాక టీ20 ఫార్మాట్‌లో ఓపెనర్లగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ కొనసాగుతున్నారు. చాలా టీ20 మ్యాచ్‌లకు జైస్వాల్‌కు విశ్రాంతి ఇచ్చారు. ఇప్పుడు ఆసియాకప్‌నకు జైస్వాల్‌తో పాటు మరో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ కూడా ఉన్నాడు. దీంతో భారత జట్టులో ఎవరికి చోటు దక్కుతుందన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. "ఆసియాకప్ జట్టు ఎంపిక గురించి కొన్ని చర్చలు జరుగుతున్నాయి. టీ20 ప్రపంచకప్‌లో యశస్వి జైస్వాల్ బ్యాకప్ ఓపెనర్‌గా ఉన్నందున, శుబ్‌మన్ గిల్‌ను టీ20 ప్రణాళికలకు సరిపోతాడా లేదా అన్నది ఇప్పుడు అందరి మనస్సులను తొలుస్తున్న ప్రశ్న. నావరకు అయితే సెలక్టర్లు గిల్ కంటే జైశ్వాల్‌కే తొలి ప్రధాన్యత ఇస్తారని అనుకుంటున్నాను. రోహిత్ శర్మ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఆ స్దానంలో జైశ్వాల్ ఆటోమేటిక్‌గా లభిస్తుంది. అభిషేక్ శర్మ స్దానానికి ఎటువంటి ఢోకా లేదు. ఇప్పుడంతా మరో ఓపెనర్ కోసమే చర్చ. శుబ్‌మన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అదేవిధంగా సంజూ శాంసన్ కూడా ఓపెనర్‌గా అద్భుతంగా రాణించాడు. కాబట్టి సెలక్టర్లకు కష్టమైన పరిస్థితి" అని ఎక్స్‌ప్రెస్ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ పేర్కొన్నాడు.

## ఆసియాకప్‌లో టీమిండియాపై
## విజయం మాదే: పాక్ క్రికెట్ డైరెక్టర్



ఆసియాకప్-2025 కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తొలి అడుగు వేసింది. ఈ మెగా టోర్నీకి 17 మంది సభ్యులతో కూడిన జట్టును పీసీబీ ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్‌గా సల్మాన్ అలీ అఘా ఎంపికయ్యాడు. అదేవిధంగా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్‌లపై సెలక్టర్లు వేటు వేశారు. అయితే జట్టు ప్రకటన అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు హై-పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ ఆకిబ్ జావేద్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియాకప్‌లో భారత జట్టును ఓడించే సత్తా పాక్‌కు ఉందని జావేద్ అభిప్రాయపడ్డాడు. జట్టులోని ప్రతీ ఆటగాడు టీమిండియా విసిరే సవాల్‌కు సిద్ధంగా ఉన్నారని ఈ పాక్ మాజీ పేసర్ తెలిపాడు. కాగా పాకిస్తాన్‌పై టీ20ల్లో భారత్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. కానీ పాక్ జట్టు మాత్రం ఆసియా కప్-2022లో విజయాన్ని పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ఇరు జట్లు 13 మ్యాచ్‌లలో ముఖాముఖి తలపడగా.. భారత్ తొమ్మిది మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, పాకిస్తాన్ మూడు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. పాక్ చివరగా దుబాయ్‌లో జరిగిన 2022 ఆసియా కప్ సూపర్ ఫోర్‌లో భారత్‌పై టీ20 విజయం సాధించింది. "పాకిస్తాన్ టీ20 జట్టు టీమిండియాను ఓడించగలదు. భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటే భారీ అంచనాలు ఉంటాయి. కానీ మేము ఎంపిక చేసిన ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ టీమ్‌నైనా ఓడించగలదు. అయితే వారిపై మేము ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. ఈ జట్టుపై నాకు చాలా నమ్మకం ఉంది.